# ఉప్పల్ లో ఎన్ఎస్ఎల్ ఈస్ట్ కౌంటీ ప్లాట్ల యజమానుల ధర్నా






**ఉప్పల్, డిసెంబర్ 21 (కొత్తస్వరం) :**
ఉప్పల్ లోని ఎన్ఎస్ఎల్ ఈస్ట్ కౌంటీ అపార్ట్మెంట్ లో మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ పలువురు ప్లాట్ల యజమానులు శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎన్ఎస్ఎల్ ఈస్ట్ కౌంటీ ప్లాట్ల అసోసియేషన్ నేతలు ఎస్.వి.రమణ, డా.వెంకటేశ్వర్లు, విజయ్, రాము, రవీందర్, ముటల సురేందర్, నాగు వెంకటేశ్వర రావు, పురుషోత్తం, మంజుల, సత్యవాణి, జితేంద్ర చారి తదితరులు మాట్లాడుతూ ఉప్పల్ క్రికెట్ స్టేడియం సమీపంలో నిర్మించిన ఎన్ఎస్ఎల్ ఈస్ట్ కౌంటీ అపార్ట్మెంట్ లో కోట్లు వెచ్చించి ప్లాట్లు తీసుకున్నామని, ప్లాట్ల కొనుగోలు సమయంలో వివిధ సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చి అమలు చేయడం లేదన్నారు. అపార్ట్మెంట్ లో పూర్తిస్థాయిలో అప్పగించక ముందే లీకేజీలు ఏర్పడ్డాయని, తాగు నీటి సౌకర్యం ఇవ్వలేదని, స్విమ్మింగ్ పూల్, రూఫ్ టాప్, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదని ఆరోపించారు. ప్రజలను మోసం చేసి ప్లాట్లు అంటగడుతున్నారని, రెరా నిబంధనల ప్రకారం అప్రోచ్ రోడ్డు వేయకముందే ఎన్ఎసి జ రీ చేశారని, రెరా, మున్సి పల్ అధికారులు అక్రమాలకు పాల్పడి బిల్డర్లకు వత్తాసు పలుతుకున్నారని ఆరోపించారు. మెయింటెనెన్స్ పేరుతో ప్రతి ఒక్కరి నుంచి రూ. 9 నుంచి 15 వేల వరకు ప్రతి నెలా వసూలు చేస్తున్నారని తెలిపారు. దీనిపై త్వరలోనే జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో పిర్యాదు చేస్తామని తెలిపారు. అధికారులు స్పందించి తమ సమస్య పరిష్కరించాలని వారు కోరారు. ఈ సందర్భంగా అపార్ట్మెంట్ ప్రధాన కార్యాలయం ముట్టడించి ధర్నా చేశారు. రహదారిలో భారీ ర్యాలీ చేపట్టారు. ఆందోళన చేస్తున్న వారికి బిజెపి నేత కక్కిరేణి హరీష్ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పలువురు అపార్ట్మెంట్ వాసులు, స్థానికులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ కమిటి ప్రమాణ స్వీకారోత్సవం



**ఉప్పల్, డిసెంబర్ 21 (కొత్తస్వరం) :**
ఉప్పల్ ఎన్ఆర్ఎ వద్ద ఉన్న శ్రీ అభయాంజనేయస్వామి ఆలయం నూతన కమిటి ప్రమాణ స్వీకారోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిధిగా హజరై పాల్గొని ప్రసంగించారు. ఆలయ ధర్మకర్తలుగా బిక్కుమళ్ల అంజయ్యగుప్త, ఈగ అంజయ్య, తుమ్మల దేవిరెడ్డి, గడ్డం లక్ష్మారెడ్డి, అమరేశ్వరి, గరిక రాజేశ్వరి, బూసం రఘునాధరెడ్డి, వర్కల మధన్ గౌడ్, ఎడ్ల అంజయ్య, ధర్మేంద్ర నాయక్ లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ ఇంచార్జీ ఎం. పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, పార్టీ కోసం పనిచేసిన వారికి తగు గుర్తింపు ఇస్తున్నామని తెలిపారు. ఆలయం అభివృద్ధికి కొత్త కమిటి నేతలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి వెంకన్న, పౌండర్ ట్రస్టీలు కట్టా నాగయ్య, లక్షి నారాయణ, నరసింహులు, అంజయ్య, దేవాలయ అర్చరకులు రవీంద్రశర్మ, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కంది ఆగిరెడ్డి, బి. సుధాకర్ రెడ్డి, సల్ల రాజిరెడ్డి, బజారు జగన్ గౌడ్, సి.రఘుపతిరెడ్డి, తెల్కల మోహన్ రెడ్డి, అకారపు అరుణ్ కుమార్, లింగంపల్లి రామకృష్ణ, రాకేష్ రెడ్డి, రఫీక్, లుకాస్, గరిక సుదాకర్, ఆగంరెడ్డి, మురళీ, విపిన్ అగర్వాల్, రాజేష్, బాకారం లక్ష్మణ్, మంద మురళీధర్ రెడ్డి, చింతల బాలు, రాజేందర్ రెడ్డి, అమర్, అనిల్, రామకృష్ణ, రాఘవేంద్ర, సంతోష్ గుప్త, సుశీల, గీత తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్లో కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దహనం



**ఉప్పల్, డిసెంబర్ 21 (కొత్తస్వరం) :**
కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ను మంత్రి పదవి నుంచి తొలగించాలని పలువురు ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఉప్పల్ జంక్షన్ వద్ద సిఐటియు, ఐద్వా, రజక సంఘం, కెవిపిఎస్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సిఐటియు ఉప్పల్ కార్యదర్శి జె.వెంకన్న, ఎం.అశోక్ రెడ్డి, ఎస్.నాగరాజు, జంగయ్య, స్వామి, రజక సంఘం నేతలు ఉపేందర్, రవి, కెవిపిఎస్ నాయకులు బాలయ్య, ఐద్వా నాయకురాలు ఊర్మిళ, పద్మ, అంజనేయులు మాట్లాడుతూ పార్లమెంట్లో డా.బిఆర్.అంబేడ్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.


## సిపిఎం రాష్ట్ర మహాసభ కరపత్రం విడుదల



**కొత్త స్వరం న్యూస్ రాయికోడ్ డిసెంబర్ 21**
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల్ కేంద్రంలో జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో జరుగుతున్న రాష్ట్ర నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం రాయికోడ్ మండల కార్యదర్శి దశరథ అన్నారు. శనివారం రాయికోడ్ లో కనపత్రం విడుదల చేశారు. జిల్లాల్లో అనేక ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం కు అపురూపమైన స్పందన ఉందని తెలిపారు. జిల్లాలో మొదటి సారి జరుగుతున్న సిపిఎం రాష్ట్ర మహాసభలకు సహాయ సహకారాలు అందించి జయప్రదం చేయాలని కోరారు.

## ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలి ఎస్సై నారాయణ

**కొత్తస్వరం న్యూస్ రాయికోడ్ డిసెంబర్ 21**




సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలో ట్రాఫిక్ నియమాలు తప్పక పాటించాలని రాయికోడ్ ఎస్ఐ నారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో మాట్లాడుతూ వేగంగా వాహనాలు నడిపి ప్రాణాలు కోలిపోతున్నారని అతివేగం ప్రమాదకరం అన్నారు. చట్టాలను గౌరవించి పోలీసు వారికి సహకరించాలని పేర్కొన్నారు. పత్రాలు లేని వాహనాలను ఎపితే చర్యలు తీసుకుంటామని అలాగే మద్యం సేవించి వాహనాలను నడిపించకూడదని పేర్కొన్నారు.

## నేటి నుంచి స్వయంభు కాలబైరవ స్వామి ఆలయం ఉత్సవాలు





**ఉప్పల్, డిసెంబర్ 21 (కొత్తస్వరం) :**
ఉప్పల్ భగాయత్ లో కొలువదీరిన శ్రీస్వయంభు కాలబైరవ జయంతి బ్రహ్మోత్సవాలు ఆదివారం నుంచి నిర్వహించేందుకు అంగరంగ వైభవంగా ఏర్పాట్లు చేశారు. కాల బైరవస్వామి బ్రహ్మోత్స వాల సందర్భంగా ఆలయంలో వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆలయ కమిటి నేతలు తెలిపారు. ఈనెల 22న ఉదయం సుప్రభాత సేవ, అభిషేకం, గోపూజ, యాగశాల ప్రవేశం, దీపారాధణ, శ్రీ లక్ష్మీ గణపతి నవగ్రహా, వాస్తు క్షేత్రపాలక యోగిని, అష్టకాల బైరవ మంటప ఆరాధన, అష్టోత్తర కలశస్థాపన, అగ్ని ప్రతిష్టాపన, శ్రీ స్వయంభు కాలబైరవస్వామి మహాభిషేకం, అలంకరణ, హారతి, అన్నప్రసాద వితరణ, గణపతి పూజ, అష్టకాల బైరవ మంత్ర హావనం, మంగళహారతి, మంత్ర పుష్పం, తీర్థప్రసాద వితరణ, ఆశీర్వచనం ఉంటుందని తెలిపారు. ఈనెల 23న ఉదయం సుప్రభాత సేవ, అభిషేకం, అష్టకాల బైరవ వావనం, బలిప్రధానం, పూర్ణాహుతి, ప్రధాన కళష సంప్రోక్షణ, శివపార్వతి కల్యాణం, బ్రహ్మణ ఆశీర్వచనము, అన్నప్రసాద వితరణ. శ్రీ గణపతి ఆరాధన, స్వామి వారి పల్లకి సేవ, మహా జ్వాలా తోరణం ఉంటుందని తెలిపారు. దేవాలయ అర్చకులు గంటంబోట్ల వెంకటరమణ శర్మ, నిడుమోలు రామకృష్ణశర్మ, కట్టమైసమ్మ ఆలయ పండితులు సుమన్ శర్మ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు హాజరవుతారని తెలిపారు.

## మలబార్ గోల్డ్ డైమండ్స్ షోరూంలో మైన్ డైమండ్ ఫెస్టివల్ ప్రారంభం



**ఉప్పల్, డిసెంబర్ 21 (కొత్తస్వరం) :**
బాధ్యతాయుతమైన ఆభరణాల వ్యాపార సంస్థగా పేరుగాంచిన మలబార్ గోల్డ్, డైమండ్స్ షోరూంలో మైన్ డైమండ్ ఫెస్టివల్ఃను ఆవిష్కరించింది. మలబార్ ప్రత్యేక బ్రాండ్ ◌ఃమైన్ః డైమండ్స్ నుండి అత్యుత్తమ వజ్రాభరణాలను ప్రదర్శించే ఈ ఫెస్టివల్, 2024 డిసెంబర్ 07 నుండి 2025 జనవరి 12 వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని మలబార్ గోల్డ్, డైమండ్స్ షోరూముల్లో నిర్వహించబడుతుంది. మైన్ డైమండ్ ఫెస్టివల్ః సందర్భంగా వజ్రాల విలువపై 25% వరకు తగ్గింపును ఆస్వాదించడానికి మరియు పాత మైన్ డైమండ్ ఆభరణాల మార్పిడిపై 100% మార్పిడి విలువను పొందడానికి వినియోగదారులకు ప్రత్యేక అవకాశాన్ని పొందుతారు. తమ కస్టమర్లకు సాటిలేని విలువను అందిస్తూనే వజ్రాల ప్రకాశాన్ని మరియు ఆభరణాల అందాలను వేడుకగా జరుపుకోవడానికి మలబార్ ఈ ఫెస్టివల్ రూపొందించింది.మిరుమిట్లుగొలిపే సాలిటైర్లు, సొగసైన పార్టీ వేర్, వెర్సటైల్ క్యాజువల్ పీసెస్ మరియు అద్భుతమైన వివాహ ఆభరణాల ఎంపికలతో సహా అద్భుతమైన వజ్రాభరణాల శ్రేణిని ఈ మైన్ డైమండ్ ఫెస్టివల్ అందిస్తుంది. విభిన్న అభిరుచులు మరియు వివిధ సందర్భాలకు సరిపోయే ఈ సేకరణల్లో స్టేట్మెంట్ నెక్లెస్లు, మిరుమిట్లు గొలిపే చెవిపోగులు, సున్నితమైన స్టడ్స్ మరియు టైమ్ లెస్ రింగ్స్ ఉన్నాయి. అన్ని వయసులు వారికి మరియు విభిన్న అభిరుచులు కలిగిన కస్టమర్లకు మలబార్ గోల్డ్, డైమండ్స్ యొక్క విస్తృతమైన మరియు ప్రత్యేకమైన ఎంపికలు ఈ ఫెస్టివల్ లో అందుబాటులో ఉంటాయి. భారతదేశంలో విశ్వసనీయ మరియు అందరూ ఇష్టపడే ఆభరణాల బ్రాండ్గా ◌ఃమైన్ః నిలిచింది.ఈ సందర్భంగా మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి.అహమ్మద్ తమ ఉత్సాహాన్ని పంచుకుంటూ,◌ఁచక్కదనం మరియు ప్రత్యేకత రూపుదిద్దుకున్న ఆభరణాలను అందించడం కోసం అచంచలమైన మా ప్రయత్నంలో భాగంగా మా వజ్రాభరణాల సేకరణల యొక్క అసమానమైన వైభవాన్ని ఆస్వాదించడానికి మా కస్టమర్లను ఆహ్వానిస్తున్నాము. అత్యంత ఖచ్చితత్వంతో రూపొందించబడిన ఈ ఆభరణాలు కేవలం అలంకరణ మాత్రమే కాకుండా, ప్రేమ, నిబద్ధత మరియు మరపురాని సుమధుర క్షణాలను అందిస్తాయి. కలకాలం నిలిచిపోయే వజ్రాల ఆకర్షణతో, జీవితంలోని అసాధారణ క్షణాలకు మెరుపులు జోడించాలనే మా లక్ష్యానికి, నాణ్యత మరియు ఖచ్చితత్వం పట్ల మాకున్న అంకితభావానికి ◌ఃమైన్ డైమండ్ ఫెస్టివల్ః ఒక నిదర్శనం అన్నారు.

## బీరప్పగడ్డలో కార్పొరేటర్ బన్నాల గీత పర్యటన



**ఉప్పల్, డిసెంబర్ 21 (కొత్తస్వరం) :**
చిలుకానగర్ డివిజన్ బీరప్పగడ్డలో శనివారం స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్, డిసి అంజనేయులు పలువురు స్థానికులతో కలిసి పర్యటించారు. ఈసందర్భంగా బీరప్పగడ్డలో ఏర్పాటు చేసిన జివిపి పాయింట్లు కమిషనర్ ప్రారంభించారు. అనంతరం పలు ప్రాంతాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, రహదారులపై చెత్త వేయకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. కాలనీ సంక్షేమ సంఘాల సహకారంతో కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీరప్పగడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కొక్కొండ జగన్, కార్యదర్శి పిట్టల రాంచందర్, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యలు పరిష్కరించాలి : కార్పొరేటర్ శ్రీవాణి



**ఉప్పల్, డిసెంబర్ 21 (కొత్తస్వరం) :**
రామంతాపూర్ డివిజన్ లో మంచినీటి సమస్యతోపాటు, సివరేజీ సమస్యలు పరిష్కరించాలని స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి విన్నవించారు. ఈ మేరకు శనివారం జలమండలి ఎండి అశోక్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలో అనేక ప్రాంతాల్లో మురుగునీటి సమస్య ఉందని, భగాయత్లోని బాలకృష్ణనగర్, రాంశంకర్ నగర్, శ్రీనగర్ కాలనీలో కొత్త పనులు మంజూరు చేయాలని కోరారు. డ్రైనేజీ సమస్యతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని, కొత్త పైప్ లైన్లు వేయాలని విన్నవించారు. దీనిపై జలమండలి ఎండి అశోక్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నేతలు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్ ఎన్నిక

**ఉప్పల్, డిసెంబర్ 21 (కొత్తస్వరం) :**



మేడ్చల్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఈ మేరకు ఉప్పల్లో జరిగిన సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షునిగా గొంగులూరి వేణుగోపాలశర్మ, కార్యదర్శిగా తిరుమల్ రెడ్డి, కోశాధికారిగా నాగరాజులను ఎన్నుకున్నారు. గత మూడు సంవత్సరాల క్రితం ఎన్నికలు నిర్వహించారని, తిరిగి అదే ప్యానల్ను ఎన్నుకున్నారని తెలిపారు. జిల్లాలో కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్ సభ్యుల సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల పరిశీలకులుగా గాలిపెల్లి నర్సయ్య, బోడ రవీందర్ లు వ్యవహరించారు. కొత్తగా ఎన్నికైన నేతలను పలువురు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన వైద్యాధికారులు





**వాజేడు, డిసెంబర్ 21 (కొత్తస్వరం) :**
ఈరోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గోపాల్ రావు వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. మరియు వైద్యాధికారులు ఫీల్డ్ స్టాఫ్ ఆశా కార్యకర్తలతో ప్రోగ్రామ్స్ మీద రివ్యూ నిరతించడం జరిగింది అన్ని ప్రోగ్రామ్స్ ఎక్కువ పర్సంటేజ్ తీసుకురావాలని వైద్య సిబ్బందికి ఆశ కార్యకర్తలకి ఆదేశించడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈరోజు డెలివరీ అయిన బాలింతలను పరీక్షించడం జరిగింది ఫార్మసీ రూము ల్యాబ్ని తనిఖీ చేయడం జరిగింది ఎక్రే రూమ్వ్యా క్సిన్ రూమ్ వ్యాధుల పట్ల అపర మొత్తంగా ఉండాలని శీతాకాలంలో వచ్చే. దగ్గు. జలుబు. ఆస్మా వంటి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని చలికాలం సెట్టర్స్ ఒంటినిండా దుస్తులు వాడాలని తెలియపరచడం జరిగింది.

ప్రాథమిక ఆరోగ్యానికి కేంద్రానికి మొట్టమొదటగా విచ్చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి వైద్య అధికారులు మరియు వైద్య సిబ్బంది బొకే అందజేయడం జరిగింది సాల్వతో సన్మానించడం జరిగింది ఆశా కార్యకర్తలు కూడా జిల్లా అధికారికి సాల్వతో సన్మానించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గోపాల్ రావు గారు. మరియు వైద్యాధికారి మనోహర్ హెల్త్ ఎడ్యుకేటర్ సంపత్ గారు వాజేడు వైద్యాధికారి కొమరం మహేందర్ అలాగే . మధుకర్ . యెహిత . గ్యానస. హెల్త్ సూపర్వైజర్స్. వెంకటరమణ. కోటిరెడ్డి. ఏఎన్ఎం నాగేంద్ర కుమారి. సత్య నాగవేణి. లలిత కుమారి. రాజేశ్వరి. ఛాయదేవి కన్యాకుమారి. వెంకటేశ్వర్లు. స్టాఫ్ నర్సులు. ఎల్ టి ఫార్మ సిస్టర్స్. ఎక్స్పరిటేషన్ వైద్య సిబ్బంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచితంగా కొత్త బట్టలు పంపిణీ

**పాములపాడు, డిసెంబర్ 21 (కొత్తస్వరం) :**
పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో దివ్యాంగులకు, వితంతువులకు, వృద్ధులకు అంతర్జాతీయ సమాజ సేవకుడు & అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు, ఆయన తల్లి మాజీ గ్రామ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ తో కలిసి ఉచితముగా బట్టలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా దివ్యాంగులకు, వితంతువులకు, వృద్ధులకు ప్రతి సంవత్సరం క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి, రంజాన్, హోలీ, పండుగలని పురస్కరించుకొని పేదవాళ్లు కూడా, ఉన్న వాళ్లతో సమానంగా కొత్త బట్టలతో సంతోషంగా పండుగలు చేసుకోవాలనే ఉద్దేశంతో ఉచితంగా బట్టలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరము వేంపెంట గ్రామంలో కుల మతాలకతీతంగా, రాజకీయాలకతీతంగా చీరలు, తెల్ల అంగీలు, అడ్డ పంచలు,ప్యాంట్లు, కలర్ అంగీలు 100 మంది పేదలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. పేద ప్రజల కళ్ళలో ఆనందం చూడడమే నా ముఖ్య ఉద్దేశమని అన్నారు. నేను దాదాపు గత 20 సంవత్సరాలుగా పేదరిక నిర్మూలల కోసం అనేక సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, మానవ హక్కుల కోసం పోరాటం చేయడం వలన నాకు సింగపూర్ లో గౌరవ డాక్టరేట్, హైదరాబాదులో వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు ప్రధానం చేయడం జరిగింది అన్నారు. యువతి, యువకులందరూ బాగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు పొందిన తర్వాత, వ్యాపారవేత్తలుగా ఉన్నత స్థాయికి ఎదిగిన తర్వాత పేదల కోసం ఒకసారి ఆలోచించి, వారికి తమ సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు యువసేన టేకూరి.రాజేష్,టీ.కిరణ్, పి.నాగేశ్వర నాయక్,యన్.స్వాములు, దివ్యాంగులు, వితంతువులు, వృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.













# ప్రేమ మార్గం శాంతి మార్గం ఏసుప్రభు మార్గదర్శకాలు







**నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించుము**

**ప్రతి ఒక్కరికి శాంతి మార్గమే చక్కని జీవన మార్గం**

**భీమవరం, డిసెంబర్ 21 (కొత్తస్వరం) :**
పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పట్టణంలో దిసుమర్రు రోడ్ లో కేజీఆర్ఎల్ కాలేజ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాస్టర్ దేవరపల్లి ప్రసాద్ క్రిస్మస్ కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా క్రిస్మస్ కేకును కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏసుప్రభు వారి భక్తి గీతాలను ఆలపించి బైబిల్ పట్టణంలో దైవ వాక్యాలను చదివి అందులో మంచి విషయాలను తెలియజేశారు. ఈ సందర్భంగా కెజీఆర్ఎల్ కళాశాల విద్యార్థులు చక్కటి భక్తి గీతాలను ఆలపించారు. క్రిస్మస్ తాత వేషధారణలతో అందరినీ సందడి చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల జాయింట్ సెక్రెటరీ ఆరేటి రామకృష్ణ ప్రసాద్, కోశాధికారి గన్నాబత్తుల శ్రీనివాస్, గవర్నింగ్బాడీ నెంబర్ పోలిశెట్టి సత్యనారాయణ, పిజీ డైరెక్టర్ తోట రామ్మూర్తి, మాట్లాడుతూ మన కేజీఆర్ఎల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో కుటికలపూడి గోవిందరావు, కార్యదర్శి మెంటే రామ్ మనోహర్ ఆదేశాల మేరకు మన కాలేజీలో క్రిస్మస్ వేడుకలు, సంక్రాంతి వేడుకలు, రంజాన్ వేడుకలు, కుల మతాలకతీతంగా అన్ని కార్యక్రమాలు నిర్వహించుకోవడం ఎంతో ఆనందదాయకమని ఈరోజు క్రిస్మస్ వేడుకలు విద్యార్థుల సమక్షంలో ఎంతో భక్తి శ్రద్ధలతో దైవ ప్రార్థనలు, బైబిల్ దైవ వాక్యాలు, ఏసుప్రభు వారి ఎంతో చక్కటి పాటలు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏసుప్రభు చెప్పిన దైవ మార్గంలో శాంతి మార్గంలో ప్రతి మనిషి నడిచి ఏసుప్రభు బైబిల్ పుస్తకాన్ని వాక్యాలను చదివి అందులో కొన్ని ఆధ్యాత్మిక విషయాలు తెలుసుకుందాం అని అన్నారు. మనం ఇరుగు వారికి పొరుగువారికి మేలు చేసి వారిని ప్రేమిస్తే సమాజంలో అందరిలో గుర్తింపు ఉంటుందని అందుకే ప్రపంచ వ్యాప్తంగా ఏసు ప్రభువు బోధనలను ప్రజల పాటిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్, ప్రిన్సిపాల్, కాలేజీ సిబ్బంది, విద్యార్థి విద్యార్థులు పాల్గొని ప్రేమ విందు స్వీకరించారు.



## రాధాకృష్ణ మెమోరియల్ స్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు



**కొత్త స్వరం న్యూస్ రాయికోడ్ డిసెంబర్ 21**
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలో రాధాకృష్ణ మెమోరియల్ హైస్కూల్లో శనివారం నాడు అంగరంగ వైభవంగా సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. అనంతరం కరెస్పాండెంట్ పాండు సార్ మాట్లాడుతూ క్రీస్తు పుట్టాకే క్రీస్తు శకం అని క్రీస్తు పుట్టకముందు క్రీస్తు పూర్వం అని పిల్లలకు చాలా చక్కగా వివరించారు. అలాగే క్రైస్తవులు సెమీ క్రిస్మస్ ఎందుకు జరుపుకుంటారు. అని ఈ విషయాలను కూడా పిల్లలకు చాలా చక్కగా వివరించడం జరిగింది. క్రిస్మస్ తాత డ్రెస్ వేసి కాసేపు అలరించారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, పిల్లలు కరస్పాండెంట్ పాండు సార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆహార పదార్థాలు తయారీలో టెస్టింగ్ సాల్ట్, ఫుడ్ కలర్స్ వాడరాదు

**జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి**





**భీమవరం, డిసెంబర్ 21 (కొత్తస్వరం) :**
పశ్చిమగోదావరి జిల్లాలోని కిరాణా, హోటల్, బేకరీ, స్వీట్ స్టాల్, మెప్మా సిబ్బందికి శనివారం రాహుల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఆహార పదార్థాలపై అవగాహన సదస్సు భీమవరం మున్సిపల్ ఆఫీస్ కౌన్సిల్ హాల్ నందు నిర్వహించడం జరిగినది. సదరు సమావేశం నందు జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆహార పదార్థాలు తయారీలో టెస్టింగ్ సాల్ట్, ఫుడ్ కలర్స్ వాడరాదని సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడ రాదని నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను వాడరాదని తెలియజేశారు ..షాప్ నందు కంప్లైంట్ చేయడానికి ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్స్ జాయింట్ కలెక్టర్ వారి ఫోన్ నెంబర్స్ ను డిస్ప్లే లో ఉంచాలని తెలియజేయడం జరిగినది ..ఈ సదస్సు నందు జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ శ్రీనివాసరావు, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు సుందర్ రామిరెడ్డి మరియు డాక్టర్ శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

## కాలం చెల్లిన సరుకులు విక్రయిస్తే చర్యలు తప్పవు

**తూకం, క్వాలిటీలో తేడాలుంటే ఉపేక్షించేది లేదు**

**తరచుగా తనిఖీలు ఉంటాయి నిబంధన ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం**

**జిల్లా జాయింటు కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**

**భీమవరం, డిసెంబర్ 21 (కొత్తస్వరం) :**



శనివారం స్థానిక పురపాలక సంఘం కౌన్సిల్ సమావేశ మందిరంలో వర్తక వ్యాపారులు, బేకరీ, స్వీట్స్, హోటల్స్ యజమానులు, సంబంధిత అధికారులతో కలసి జిల్లా జాయింటు కలెక్టరు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ ఆహార పదార్థాలు తయారీలో టేస్టింగు సాల్ట్, ఫుడ్ కలర్స్, తదితర పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లోను వాడకూడదని హెచ్చరించారు. నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను అమ్మరాదని, కనీసం షాపుల్లో పనిచేసిన వారికి కూడా నిల్వ సరుకులు పెట్టవద్దని అన్నారు. ప్రతి షాపు నందు కంప్లైంటు చేయడానికి ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్స్ మరియు జిల్లా జాయింటు కలెక్టరు వారి ఫోన్ నెంబర్లు అందరికీ కనపడేలా డిస్ప్లే చేయాలన్నారు. ప్యాకింగులపై తయారీ కేంద్రాల చిరునామాలు, కస్టమరు కేర్ నెంబర్లు, ఈమెయిల్ అడ్రసులు తప్పనిసరిగా ఉండాలన్నారు. తూకంలో తేడాలు ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ధరలు పట్టిక అందరికీ కనపడేలా డిస్ప్లే చేయాలన్నారు. క్యారీ బ్యాగులు, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలన్నారు. గుడ్డ సంచులు, పేపరు సంచులు మాత్రమే వినియోగించాలని జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంటు ఫుడ్ కంట్రోలరు శ్రీనివాసరావు, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు ఏ.సుందర్ రామిరెడ్డి, డా.శ్రీధర్ రెడ్డి, మెప్మా సిబ్బంది, వర్తక, హోటల్స్, స్వీట్స్, బేకరీ తదిత యజమానులు, ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## శావన్న నాయక్ కుటుంబాన్ని ఆర్థికసాయం



**పాములపాడు, డిసెంబర్ 21 (కొత్తస్వరం) :**

పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామపంచాయతీ మజరా గుండాల నట్టు గ్రామానికి చెందిన 14వ వార్డ్ మెంబర్ & టిడిపి కార్యకర్త నేనావత్. హరినాయక్ తండ్రి నేనావత్. శావన్న నాయక్ ఈరోజు ఉదయం గుండె పోటుతో చనిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న అంతర్జాతీయ సమాజ సేవకుడు & తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ టేకూరి.సింగపూరు నాగేశ్వరావు ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి, నివాళులర్పించడం జరిగింది. అనంతరం వేంపెంట డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు శావన్న నాయక్ కుటుంబాన్ని ఓదార్చి, ఆయన కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బొమ్మ రాజేష్, నాగేశ్వరావు నాయక్, సోమ నాయక్, చాకలి ప్రసాద్, నాగరాజు, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలు




**పాములపాడు, డిసెంబర్ 21 (కొత్తస్వరం) :**

పాములపాడు మండల కేంద్రంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహం పూలమాలలు వేసి, తదనంతరం అట్ట హాసంగా జన నేత, సంక్షేమ సారథి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మండల వైయస్సార్ నాయకుడు టీ.నాగరాజు మరియు కో ఆప్షన్ మెంబర్ సయ్యద్.ముర్తుజా అలి ల ఆధ్వర్యంలో ఈరోజు జగన్ పుట్టినరోజు చాలా ఘనంగా కేక్ కట్ చేసి అందరూ పుట్టినరోజు గురించి అందరూ శుభాకాంక్షలు తెలుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల నాయకుడు టీ.నాగరాజు, మండల కో ఆప్షన్ మెంబర్ ఎస్.ముర్తుజాఅలి లు మాట్లాడుతూ ఎల్లప్పుడూ పేద ప్రజలు, బడుగు బలహీన, వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసే జగనన్న లాంటి మంచి మనసున్న మహారాజు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ,శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యకర్తలు అందరికి పేరు పేరు నా కృతజ్ఞతలు తెలియజేశారు. జగనన్న ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులు అందరూ ఎప్పటిలాగే, ఇప్పుడు కూడా మనం అందరం కలిసి కట్టుగా పని చేసి ప్రజా సమస్యలపై గట్టిగా పోరాటం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్కులు అభివృద్ధి పరుచుటకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి






**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం, డిసెంబర్ 21 (కొత్తస్వరం) :**

శనివారం భీమవరం పట్టణంలోని హౌసింగ్ బోర్డులో ఉన్న చిల్డ్రన్ అండ్ వాకింగ్ పార్కును, ఆదిత్య కళావేదిక పార్కును సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హౌసింగ్ బోర్డ్ చిల్డ్రన్ పార్కులో స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్కులో స్వయంగా చీపురు పట్టి పారిశుద్ధ్య కార్మికులతో కలిసి చెత్తను ఊడ్చారు. కొడవలి పట్టుకుని గడ్డిని తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హౌసింగ్ బోర్డులో ఉన్న పార్కులను అభివృద్ధి చేయడానికి స్వచ్ఛంగా ప్రజలు ముందుకు రావాలని అన్నారు. ప్రజలు వ్యాయామం చేసేందుకు వీలుగా పార్కులును అభివృద్ధిపరిచి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి స్వచ్ఛత హి కార్యక్రమంలో పాల్గొని ప్రతి మూడో శనివారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా మన ఇంటి ముందు పరిసరాలు పరిశుభ్రం చేసుకోవాలని కోరారు. భీమవరం పట్టణంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డిని ఆదేశించారు. దుకాణాలు ఉన్నవారు షాపులు ముందు సీసీ కెమెరాలను పెట్టుకోవాలని సూచించారు. స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు వచ్చి అభివృద్ధి కార్యక్రమాలు పాల్గొంటే ఏదైనా సాధించవచ్చునని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వరరావు, కంతేటి వెంకట్ రాజు, హౌసింగ్ బోర్డ్ అసోసియేషన్ అధ్యక్షులు సరి పిడకల రామారావు, ఉపాధ్యక్షులు కుక్కల బాల, మరపట్ల శ్యామ్, శానిటేషన్ వర్కర్స్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం అవకతవకలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదు











**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం, డిసెంబర్ 21 (కొత్తస్వరం) :**

శనివారం భీమవరం మండలం నరసింహపురం వద్ద శ్రీ రాధాకృష్ణ రైస్ మిల్, లక్ష్మీ కృష్ణ రైస్ ట్రేడర్స్, పిపి రోడ్డు రిలయన్స్ పెట్రోల్ బంక్ వద్ద వున్న లక్ష్మీ నరసింహ ట్రేడర్స్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సీఎంఆర్ ఎంత, డెలివరీ ఇచ్చింది ఎంత అని ప్రశ్నించి "ఏ", "బి" రిస్టర్లలో బియ్యం, ధాన్యం నిల్వ లెక్కలను పరిశీలించాలి. ఫోర్ట్ ఫైడ్ రైస్ లో ఫోలిక్ యాసిడ్, బి12 విటమిన్స్ సరైన మోతాదులో ఉంటున్నాయి లేదా ఎవరు తనిఖీ చేస్తున్నారు అని డిఎస్ఓను ప్రశ్నించారు. అనంతరం రైస్ మిల్లులు మొత్తాన్ని పరిశీలిస్తూ సార్ టెక్స్ మిల్లింగును క్షుణ్ణంగా పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిల్లుకు అనుబంధంగా ఉన్న గోడౌన్లో ధాన్యం నిల్వలను పరిశీలించడం జరిగింది. బాయిలర్ ను పరిశీలిస్తున్న సందర్భంలో మిల్లు యాజమాన్యం ప్రస్తుతం డ్రైయర్ కింద వినియోగిస్తున్నామని, రైతులు ఎక్కువ చెత్తాచెదారంతో, తేమశాతం ఎక్కువ ఉన్న ధాన్యాన్ని మాకు తోలుతున్నారని, వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనందున అన్ని రకాల ధాన్యాలను తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కు తెలియజేయడం జరిగింది. రైతు పండించిన పంట ఎట్టి పరిస్థితుల్లో నష్టపోకూడదని, ఇప్పటికే ప్రభుత్వం నిబంధనలను కొంతమేర సడలిస్తూ ఆదేశాలను ఇవ్వడం జరిగిందన్నారు. దీనికి అనుగుణంగా మిల్లర్లు సహకరించి ఆఖరి గింజ వరకు కొనుగోలు చేయాలని సూచించారు. బహిరంగ ప్రదేశంలో ఆరబెట్టిన ధాన్యాన్ని, మిల్లింగ్ అనంతరం వచ్చిన తౌడును కలెక్టర్ పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిడిఎస్ రైస్ అక్రమ రవాణా పై రాష్ట్ర ప్రభుత్వం చాలా సీరియస్ గా పనిచేస్తున్నదని, జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లో పిడిఎఫ్ రైస్ అక్రమ రవాణా జరగకూడదని సూచించారు. ఇటువంటి చర్యలు జిల్లాకు చెడ్డ పేరును తెస్తాయని అన్నారు. నిబద్ధతగా వ్యాపార లావాదేవీలు నిర్వహించాలని సూచించారు. తనిఖీలు సందర్భంలో డీఎస్ఓ ఎన్.సరోజ, ఏఎస్ఓ ఎం.రవి శంకర్, రైస్ మిల్లుల యాజమాన్యం కొత్త శ్రీనివాస్, చవ్వా భాను కృష్ణమూర్తి, సత్య కృష్ణ, తదితరులు ఉన్నారు.

# పేదల భూ సమస్యలను పరిష్కరించాలి





రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి




**పెనుమంట్ర(నెలమూరు), డిసెంబర్ 21 (కొత్తస్వరం) :**

పెనుమంట్ర మండలం నెలమూరులో శనివారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆచంట నియోజకవర్గం శాసనసభ్యులు పితాని సత్యనారాయణతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలనుంచి వచ్చిన వినతులను కలెక్టర్ పరిశీలించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూ సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని, ప్రజలకి క్షేత్ర స్థాయిలో భూ సంబంధ సమస్యలు వారి ప్రత్యక్ష హాజరు సమయంలో రికార్డులను పరిశీలించడం, వాస్తవ పరిస్థితిని వివరించడం జరుగుతుందన్నారు. వచ్చిన వినతుల్లో అవకాశం ఉన్నవాటిని తక్షణమే పరిష్కరించాలనే రావడం జరిగిందని, అయితే వాటికీ సహేతుకమైన పరిష్కారం కోసం గతంలో గ్రామ పంచాయతీలో జరిగిన తీర్మానం రికార్డ్ కాపీ ఉంటే సమస్య పరిష్కారం సాధ్యం అవుతుందని తెలిపారు. రెవెన్యు సదస్సు సమయంలో రికార్డుల పరిశీలనకు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. రెవిన్యూ సదస్సులో స్వీకరించిన ఆర్జీలకు జవాబుదారీతనంతో కూడిన పరిష్కారం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. పేదలు ఎదుర్కొంటున్న భూ సమస్యలపై దృష్టి సారించి, వీలైనంత వరకు తక్షణ పరిష్కారంపై దృష్టి సారించాలని సూచించారు. ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజల భూ సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఎన్డీఏ కూటమి ఆలోచనచెసి రెవెన్యూ సదస్సులకు సూచించడం జరిగిందన్నారు. జిల్లాలో డిసెంబర్ 13 నుండి ప్రారంభించిన రెవిన్యూ సదస్సులు జనవరి 6 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర నలుమూలల భూ యజమానుల భూ హక్కులను కాపాడి, రీ సర్వే లోని తప్పిదాలను సరి చేయడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వం చేపట్టన డ్రోన్ సర్వేలో చాలా పొరపాట్లు జరిగి వాస్తవ భూ యజమానులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుచేసి నూతనంగా భూ రక్షణ చట్టాన్ని అమల్లోకి రావడం జరిగిందిని ఈ సందర్భంగా తెలిపారు. నెలమూరు గ్రామస్తులు వర్గ వైషమ్యాలకు స్వస్తి పలికి రాజకీయాలకతీతంగా గ్రామ అభివృద్ధికై పాటుపడాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. త్రాగు, సాగు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రూ.1,400 కోట్లు నిధులు జే జే యం కింద మంజూరు కాబడ్డాయని, దీనిలో భాగంగా గ్రామంలోని తాగునీటి సమస్యను కూడా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. అలాగే కొమ్ముచిక్కాల నెలమూరు లింకు రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. ఎస్సీ స్మశాన వాటికకు అవసరమైన స్థలాన్ని గుర్తించి పరిష్కారానికి కృషిచేయనున్నట్లు తెలిపారు. జగనన్న కాలనీకి కూడా పార్టీలకు అతీతంగా రహదారి నిర్మాణం చేస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రెవిన్యూ సభ అనంతరం జగనన్న కాలనీని శాసనసభ్యులు జిల్లా కలెక్టర్ తో కలిసి సందర్శించి, వారు రాకపోకలకు సరైన రహదారి లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ కు చూపించి వివరించారు. రహదారి ఏర్పాటుకు స్థల సేకరణకు చర్యలు తీసుకుని ప్రతిపాదనలను సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా రెవిన్యూ అధికారులను ఆదేశించారు. గ్రామసభలో నరసాపురం ఆర్డీవో దాసిరాజు, తహసిల్దార్ వై.రవికుమార్, సర్పంచ్ కుచ్చర్లపాటి మంగతాయారు, ఎంపీడీవో బి వి ఎస్ వి శర్మ, ఎంపీటీసీ నాగరాజు లక్ష్మి , మాజీ సర్పంచ్ కోయ వెంకట నాగ పోతురాజు, టిడిపి అధ్యక్షులు నాగరాజు రామ్మోహన్ రాజు, స్థానిక నాయకుడు బోయ వెంకట కార్తిక్, తదితరులు పాల్గొన్నారు.